RNI No - APTEL/2022/81596

# జనోదయ

కరీంనగర్ మంగళవారం 17.03.2026 సంపుటి : 03 సంచిక : 100 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Monday 16.03.2026 Volume: 03 Issue 100 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190

9618616110





మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల

ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy

## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,

ఆర్థిక,సామాజిక,సాహిత్య

వ్యాసాలతోపాటు

ఇతర వార్తల కవరేజీ

సమాచారాన్ని పంపడానికి

# ఆహ్వానం

8074124190

9618616110




## మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల

ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy



# కరీంనగర్‌లో భారీ సైబర్ ముఠా గుట్టురట్టు

### ఆపరేషన్ క్రాక్‌డౌన్
### 12 మంది నిందితుల అరెస్ట్

**కరీంనగర్ : మార్చి 15 (జనోదయ)**

కరీంనగర్ జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన ప్రత్యేక చర్యలు ఫలితాన్నిచ్చాయి. "ఆపరేషన్ క్రాక్‌డౌన్" పేరిట నిర్వహించిన దర్యాప్తులో భారీ స్థాయిలో పనిచేస్తున్న ఒక వ్యవస్థీకృత సైబర్ నేర ముఠాను కరీంనగర్ పోలీసులు పట్టుకున్నారు. సైబర్ మోసాలకు కీలకంగా ఉపయోగపడే మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సృష్టించి సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారితో పాటు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు ఆధారంగా దర్యాప్తు చేపట్టగా ఈ ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 112, 318(4) తో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 66-డి కింద కేసు నమోదు చేశారు.

**మోసాల విధానం**

నిందితులు అమాయక వ్యక్తుల పేరుతో లేదా స్వయంగా వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలను తెరవడం ద్వారా సైబర్ మోసాలకు పునాది వేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఖాతాలకు సంబంధించిన పాస్ బుక్స్,ఏటీఎం కార్డులు,సిమ్ కార్డులను సేకరించి వాటిని పైస్థాయి సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారు. ఆ ఖాతాల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో మోసపోయిన బాధితుల డబ్బును తరలించడం,ఉపసంహరించుకోవడం వంటి కార్యకలాపాలు నిర్వహించేవారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

**ప్రధాన సూత్రధారి సహా 12 మంది అరెస్ట్**

సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ముఠాకు నాయకత్వం వహిస్తున్న ముదుగుంటి రాజేశ్వర్ రెడ్డి (22), భగత్‌నగర్,




కరీంనగర్ నివాసి, ప్రధాన నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. అతనితో పాటు నందగిరి సాయి వర్ధన్, కాలిదాస్ కౌశిక్, ములంకుల రాజ్‌కుమార్,బండి సాయి కృష్ణ,అడవెల్లి సాయి కార్తిక్,మీర్ జామీ ఉద్దీన్, మహమ్మద్ జవాద్ ఖాన్, సర్దార్ దల్జీత్ సింగ్, పల్లెర్ల అజయ్, నిర్మల్ల శివ, దిద్దీ సాయి చరణ్ అనే మరో 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో చాలా మంది కరీంనగర్ నగరంతో పాటు సమీప మండలాలకు చెందినవారిగా పోలీసులు తెలిపారు.

**అనేక కేసుల్లో ప్రమేయం**

పోలీసుల దర్యాప్తులో ఈ ముఠా సభ్యులు ఒక్క కేసులోనే కాకుండా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అనేక కేసుల్లో కూడా ప్రమేయం ఉన్నట్లు బయటపడింది. కరీంనగర్-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 6 కేసులు,కరీంనగర్-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమో దైన 3 కేసుల్లో వీరి పాత్ర ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు.

**కీలక సాక్ష్యాల స్వాధీనం**

నిందితుల వద్ద నుండి బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన పత్రాలు,బ్యాంక్ కిట్లు,ఏటీఎం కార్డులు,సిమ్ కార్డులు మరియు ఇతర కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోందని పోలీస్ అధికారులు వెల్లడించారు.

**పోలీస్ అధికారుల ప్రశంస**

ఈ అంతరాష్ట్ర ముఠాను గుర్తించి పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డి,ఎస్సైలు శ్రీనాథ్,పోచయ్య,సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్,కానిస్టేబుల్ అనిల్,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వసీం,ఖాజా పాషా, రవి, వెంకటేష్ తదితరులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

**ప్రజలకు పోలీసుల హెచ్చరిక**

తెలియని వ్యక్తులకు మీ బ్యాంక్ ఖాతాలను ఇవ్వడం, ఇతరుల కోసం ఖాతాలు తెరవడం లేదా మీ ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులు ఇతరులకు అప్పగించడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇలా చేయడం వల్ల సైబర్ నేరాలలో భాగస్వాములయ్యే ప్రమాదం ఉందని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.దిలా ఉండగా,తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై పర్యవేక్షణ ఉంచాలని, వారు తప్పు మార్గాల్లో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూడా పోలీసులు సూచించారు. అడ్డదారుల్లో వెళ్లే ప్రయత్నం చివరికి తీవ్ర సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరించారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యానికి
## వ్యతిరేకంగా గంగాధరలో బీజేపీ ఆందోళన



**జనోదయ : గంగాధర మార్చి16**

గంగాధర మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనగా ఈరోజు గంగాధర ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ తెలిపారు. అనంతరం గంగాధర ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పంజాల ప్రశాంత్ గంగాధర మండల బిజెపి శాఖ అధ్యక్షులు మాట్లాడుతూరాష్ట్రంలో వితంతు పెన్షన్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అలాగే రైతు భరోసా అమలు విషయంలో కూడా రైతులకు సరైన సహాయం అందకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం మాటలు మాత్రమే చెప్పి అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా ఆరోగ్య గ్యారెంటీలు కూడా ప్రజలకు సరిగా అందడం లేదని అన్నారు.రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వితంతు పెన్షన్లు, రైతు భరోసా, ఉద్యోగాల కల్పన మరియు గ్యారెంటీల అమలు వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేసి,వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కోల అశోక్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు తుమ్ నారాయణ, సదాల భాస్కర్,మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ కంటి రాజిరెడ్డి వద్నాల రాజు,ఆకుల మనోహర్,ఉప సర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్,బత్తిని శ్రీధర్ గౌడ్,బూత్ అధ్యక్షులు కాంపెల్లి తిరుపతి, సర్వ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### కొండాయపల్లిలో పశువులకు
## గాలికుంటు టీకాల కార్యక్రమం



**జనోదయ : గంగాధర, మార్చి 16**

గంగాధర మండలంలోని కొండాయపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్యాల తిరుపతి (వినయ్ సాగర్) ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు (ఖీవీణ) వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పశువులకు వెటర్నరీ డాక్టర్ చిరంజీవి టీకాలు వేసి రైతులకు పశువుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. గ్రామంలోని రైతులు తమ పశువులకు టీకాలు వేయించేందుకు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చారు. గాలికుంటు వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని సహకరించారు. ప్రతి రైతు తమ పశువులకు తప్పని సరిగా టీకాలు వేయించాలనిఅధికారులుసూచించారు.

# ప్రపంచ శాంతిని పరిరక్షించాలని సిపిఐ రాస్తారోకో



### పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

జనోదయ : మందమర్రి మార్చి 16

ఇరాన్ పై ఇజ్రాయిల్,అమెరికా యుద్ధాన్ని వెంటనే నిలిపివేసి ప్రపంచ శాంతిని పరిరక్షించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపం లోని కోల్ బెల్ట్ రహదారిపై సోమవారం సిపిఐ నాయకు లు బైఠాయించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బీమనాథుని సుదర్శన్‌లుమాట్లాడారు.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యం కోసం ప్రభుత్వ అధినేతలను నిర్బంధించడం, ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వ హించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నాడని వారు మండి పడ్డారు. ప్రపంచ శాంతిని విచ్ఛిన్నం చేస్తున్న అమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో అమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం అమెరికాకు దాసోహమై దేశ సార్వభౌమత్వాన్ని ప్రధాని మోదీ మంటగలిపారని తీవ్రంగా విరుచుకుపడ్డారు. దేశంలో గ్యాస్, పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరం ప్రదర్శించి ఒక్క సారిగా ప్రజలపై భారం పెంచే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడడంతో హోటల్స్, హాస్టల్స్ మూసి వేయాల్సిన దుస్థితి దాపురించి ప్రజలు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని బ్లాక్ మార్కెట్ అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కామేర దుర్గరాజ్,జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు,వనం సత్యనారాయణ,మామిడి గోపి,ఎగుడ మొండి,నాయకులు రాయబారపు వేంకన్న,బండారి రాజేశం, మేరుగు రాజేశం,ఆంథోనీ దినేష్, కే దేవానంద్,దొంతుల రాజం, దాసరి జనార్దన్,ఉప్పులేటి తిరుపతి,గుమ్ముల శ్రీనివాస్, గడ్డం సంతోష్,అవుల దుర్గ ప్రసాద్,దబ్బేట అరుణ్, సంపత్,పోశం,సుమన్‌లు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



జనోదయ : మందమర్రి మార్చి 16

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో బాగంగా మండలంలోని సారంగపల్లి లో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేశారు.సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలో గ్రామం లోని 570 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశువైద్యాధికారి తిరుపతి ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని చేపట్టామన్నారు.గాలికుంటు వ్యాధి వల్ల పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయి పాడి రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు.వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం లో భాగంగా 4 నెలలు దాటిన ప్రతి పాడి పశువుకు తప్పని సరిగా టీకాలు వేయించాలని కోరారు. టీకాల తోనే పాడి పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ బచ్చలి రాములు మాట్లాడుతూ పాడి రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గాలికుంటు నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రమేష్,రాయమల్లు, గ్రామస్థులు ఫిరోజ్,పశు వైద్య సిబ్బందిపాల్గొన్నారు.


### మహిళల అభివృద్ధి,వారి గౌరవానికి

# బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

జనోదయ : హిమాయత్ నగర్, మార్చి 17



మహిళల అభివృద్ధి, వారి గౌరవానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి,ఓబీసీ మోర్చా హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం హిమాయత్ నగర్ డివిజన్‌లో కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వాహించారు.ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని పారంభించారు.సమాజానికి విశేష సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణీ చేసి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి,వారి గౌరవానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజం కోసం కష్టపడే పారిశుధ్య కార్మికులను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించడం అభినందనియమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సిటీ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ జీ, హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు పీ. ప్రసాద్, బీజేపీ సిటీ వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, నవీన్, కేశబోయిన కవిత, అర్జున్ సింగ్, తుల్జా రామ్, కార్తిక్, వాణి, మనీలా, శాంతి, అభిషేక్ యాదవ్, నందు, శివ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు
### అర్రైవ్, అలైవ్ ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాంలో
### భాగంగా ఉచిత హెల్మెట్‌ల పంపిణి

జనోదయ : అంబర్ పేట, మార్చి 17

రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు మాజీ రాజ్యసభ సభ్యులు విహనుమంతరావు.అర్రైవ్, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ గేటు వద్ద తన సొంత నిధులతో ద్విచక్ర వాహనదారులకు300 ఉచిత హెల్మెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూభద్రతకు హెల్మెట్ తప్పనిసరి అన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు కారణంగా ప్రాణనష్టం జరుగుతుందని, హెల్మెట్ వాడకం ద్వారా ఆ ప్రమాదాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ,డిసిసి అధ్య



క్షులు మోతా రోహిత్ ముదిరాజ్, లింజిస్టిక్ రాష్ట్ర చైర్మన్ రాజేష్ అగర్వాల్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ జనరల్ సెక్రెటరీ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# హామీలు అమలు చేయాలని బీజేపీ ఆందోళన

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేత**

**జనోదయ, మందమర్రి మార్చి 16**



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సం,,లు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫల మైందని వెంటనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారం చేపట్టి 2 సం,,లు పూర్తయినప్పటికీ హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రైతు భరోసా, అర్హులైన వితంతు, వృద్దులకు నూతన పెన్షన్లు మంజూరు చేయడం లేదని విమర్శించా రు. అర్హులకు ఇదిరమ్మ ఇల్లు కేటాయించాలని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని, పట్టణం లో డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరచి, గ్రామాల్లో సిసి రోడ్లను, డ్రైనేజీలను నిర్మించాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, పార్టీలకతీతంగా ప్రజాస్వామ్య బద్దంగా గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ కు అందచేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దేవరనేని సంజీవరావు,సప్పిడి నరేష్ ,దార రవి సాగర్,కర్ర రాజయ్య,సత్యం బాబు,వంజరి వెంకటేష్లు పాల్గొన్నారు.

# బూరుగుపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**జనోదయ : గంగాధర మార్చి 16**



గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో నందగిరి రోడ్డులో 6వ ఒ 7వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో రూ.15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్, ఒ గ్రామ ఉపసర్పంచ్ అన్నల్ దాస్ తిరుపతి, గ్రామ కార్యదర్శి చింతల మమత,6వ వార్డు సభ్యులు తడగొండ స్వాతి, అజయ్,7వ గౌడ నరేష్, ఆడెపు శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, బొమ్మ కంటి శిరీషఒ కిషన్ మరియు వార్డు సభ్యులు, పాల్గొన్నారు. గంగాధర మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి మహిపాల్ రావు,బూరుగుపల్లి మాజీ సర్పంచ్ సాగి సంజీవరావు,గంగాధర మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి,బీజేపీ మాజీ బూత్అధ్యక్షులు,బూరుగుపల్లి గ్రామ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# నిరుద్యోగ యువత ఉపాధికి సింగరేణి కృషి

**ఏరియా జిఎం రాధాకృష్ణ**

**జనోదయ : మందమర్రి మార్చి 16**







నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే విధంగా సామాజిక బాధ్యతతో సింగరేణి యజమాన్యం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ స్పష్టం చేశారు. పట్టణంలోని స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (ఆర్డిఎస్డిఈ), హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాస్మోటాలజీ కోర్సును సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.కాస్మోటాలజి కోర్సును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రిల సూచనల మేరకు స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా స్వయం ఉపాధి కోర్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ,పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డివైపిఎం ఆసిఫ్, జిఎంవిటిసి అడిషనల్ మేనేజర్ టి శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ,జిఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్ కుమార్,కాస్మోటాలజీ శిక్షకురాలు ప్రీతి పాల్గొన్నారు.

## జెపిఎల్ - 3 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



**జానోదయ : ములుగు మార్చి 16**

కీ:శే కోపెల జనార్దన్ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోపెల కిరణ్ ప్రసాద్ గారు ప్రతి సంవత్సరం వారి తండ్రి గారి జ్ఞాపకార్థం జిల్లా వ్యాప్తంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండగా మార్చి 2 వ వారం ప్రారంభం కానున్న జెపిఎల్ -3 మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఈ రోజు అనగా తేదీ:16.03.2026 నాడు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్చే ఆవిష్కరించారు వారి తండ్రి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం కావాలని వారికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ములుగు పట్టణ యూత్ అధ్యక్షుడు అభినయ్ చారి,బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న,యూత్ నాయకులు ప్రభు, గూడెపు రాకేష్, తేజ,సందీప్,టోర్నమెంట్ నిర్వాహకులు కిరణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

**లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం**

# వేగవంతం చేయాలి

**హౌసింగ్ డిఈ మునీందర్**



**జనోదయ : మందమర్రి**

మండలంలోని ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ డిఈ మునీందర్ కోరారు.మండలం లోని ఇందిరమ్మ పథకం పైలట్ గ్రామపంచాయతీ పొన్నారంలో సోమవారం పర్యటించి లబ్ధిదారులు చేపట్టిన ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు.నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తయిన వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచాల మధు, హౌసింగ్ ఎఇ జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి హరీష్, కాంగ్రెస్ నాయకులు పెంచాల రాయలింగు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య పాల్గొన్నారు.

# పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలి

**ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గ ప్రసాద్**

జనోదయ : మందమర్రి మార్చి 16

మహిళలు తమకు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని పురుషులతో సమానంగా రాణించాలని మంచిర్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గ ప్రసాద్ అన్నారు. మందమర్రి మండలంలోని గద్దెరాగడిలో గల శాంకరీ గార్డెన్స్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు బండ శాంకరి అధ్యక్షతన నిర్వహించిన రమాబాయి అంబేద్కర్ - 2026 పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని వారు ఉన్నతంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజ బాగుపడుతుందని ఆయన అన్నారు. వయోజన విద్యాశాఖ డిడి అజ్మీర పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మహిళలు చదువుకున్నప్పుడే సామాజిక బాధ్యత పెరుగుతుందని నిరక్షరాస్యులుగా మహిళలు ఉండకూడదని చదువుకోవడం వల్లే అభివృద్ధిలోకి వస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా మహిళలకు ఆటల పోటీలు, పాటల పోటీలు,సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. అనంతరం సభా కార్యక్రమాలు ప్రారంభించి ముందుగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు విశిష్ట మహిళ రమాబాయి అంబేద్కర్ పురస్కారం-2026 పురస్కారాలను అతిథులు చేత అందజేశారు.అవార్డుని అందుకున్న వారిలో మంచిర్యాల కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య ప్రజా ప్రతినిధి, నీరటి రాజేశ్వరి జిల్లా ఉన్నతాధికారి, డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డాక్టర్ మాడ శ్రీదివ్య మెడికల్ ఆఫీసర్, గడ్డి శారద ఉపాధ్యాయురాలు, భాష శిరీష క్రైమ్ బ్రాంచ్ ఎస్సై, చంద్రపాటి శిల్ప శర్మ లాయర్, శేర్ల స్వర్ణలత ఇంజనీర్, తిరునగరి సాహితి బిజినెస్ ఉమెన్, కోట్నాక మమత స్పోర్ట్స్ ఉమెన్, గాజుల నర్మదా గౌడ్ ప్రముఖ నృత్య కళాకారిణి, ఎస్. నీలాదేవి ప్రముఖ రచయిత్రి, పోతుగంటి సౌజన్య పోలీస్ కానిస్టేబుల్, బంగారు వనిత అంగన్వాడీ టీచర్, బొడ్డు సరోజన అంగన్వాడి ఆయా, పూసాల సత్యవతి ఆర్పి మెప్మా, బెల్లాల భారతి ఏ.ఎన్.ఎం, ఈరబోయిన స్వరూప ఆశా కార్యకర్త, తొగరి అరుణ వంట కార్మికురాలు, మల్యాల రజిత పారిశుద్ధ కార్మికురాలు,ఎంబడి పద్మ వ్యవసాయ ఆదర్శ రైతు, కున్సోత్ వి జానకి ప్రసన్న బ్యాంకింగ్ రంగం,జాడ శ్రీలత సింగరేణి మహిళా కార్మికురాలు ఉన్నారు. ఈకార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా అతిథులుగా నస్పూర్ మండల విద్యాధికారి ఇడుగురాల పద్మజ, లయన్స్ క్లబ్ సఖి మంచిర్యాల అధ్యక్షురాలు ఎన్. రూప సఖి ప్రెసిడెంట్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కవిత అజయ్, కవిత వనిత వాక్కు కో ఫౌండర్, శాంకరి గార్డెన్స్ అధినేత పత్తి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు,ప్రముఖ గాయకులు భూపతి నారాయణరావు,గౌరవ అధ్యక్షురాలు సుంకరి లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి రవికుమార్,జిల్లా ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి గోపిక,జిల్లా కార్యదర్శి సమీండ్ల లక్ష్మీ, కరాటే మాస్టర్ రమేష్ రాజా,సమీక్ష అకాడమీ కొరియోగ్రాఫర్ మెస్సీ పాల్గొన్నారు.





## కార్పొరేటర్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు సాధిస్తాం

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవి కుమార్ యాదవ్**

**హాఫీజ్ పేట బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్**

జనోదయ : శేరిలింగంపల్లి మార్చి 16

బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్,బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో వారిని హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో రానున్న కార్పొరేటర్ ఎన్నికలలో అసెంబ్లీలో అత్యధిక కార్పొరేటర్ స్థానాలలో విజయం సాధిస్తాం, బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరించి, అవినీతి కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలనను అడ్డుకుంటాం



అని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు కలివేముల మనోహర్, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రావు, బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ కార్యదర్శి రాజు యాదవ్, సుబ్బారావు,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్,రవి ముదిరాజ్,గంగుల అశోక్ నాయి, రాజ్ కుమార్,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు,నరసింహ,మల్లేష్,రాజేష్,గిరి,పాల్గొన్నారు.

**జీవన్ రెడ్డి పార్టీ నుంచి**

## వెళ్లాలని కోరుకోవడం లేదు

## ఎమ్మెల్యే





జనోదయ : జగిత్యాల ప్రతినిధి మార్చి 16

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మీడియా చిట్ చాట్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'జీవన్ రెడ్డి పార్టీ నుంచి వెళ్లాలని ఎవరూ కోరుకోవడం లేదు.గతంలో రమణతో కలిసి పని చేశా.అలాగే జీవన్ రెడ్డితో కలిసి పని చేస్తా.ఎల్.రమణలాంటి వారికి మంత్రి పదవి ఇవ్వాల్సింది. అలాంటి తప్పిదాలు చేయడం వల్లనే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాలేదు' అని చెప్పుకొచ్చారు.

## శేరిలింగంపల్లి,మియాపూర్,మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాల జోరు


**టౌన్ ప్లానింగ్ అవినీతి బహిర్గతం చేయాలంటూ**

**మదర్ సేవా సమితి విజ్ఞప్తి**

**అక్రమ నిర్మాణాలపై మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు**

జనోదయ : శేరిలింగంపల్లి, మార్చి16

శేరిలింగంపల్లి,మియాపూర్,మాదాపూర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని "మదర్ సేవా సమితి" చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు.సమితి తెలిపిన వివరాల ప్రకారం,పాపిరెడ్డినగర్,రాజీవ్ గృహకల్ప,కొండాపూర్, గచ్చిబౌలి,నానక్ రాంగూడ,మియాపూర్,చందానగర్, హాఫీజ్ పేట్,మాదాపూర్,అయ్యప్ప సొసైటీ తదితర ప్రాంతాలలో నివాస అనుమతులు తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. సరైన సెట్ బ్యాక్, పార్కింగ్ సౌకర్యాలు లేకుండానే 50 నుంచి 300 గజాల స్థలాలలో 5 నుంచి 9 అంతస్తుల భవనాలు నిర్మించి అద్దెలకు ఇచ్చి భారీగా లాభాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు, సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు,సిబ్బంది సహకరిస్తున్నారని,లంచాలు తీసుకుని అక్యుపెన్సీ సర్టిఫికెట్లు (ఓసి) జారీ చేస్తున్నారని ఆరోపించారు.దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం దెబ్బతింటోందని తెలిపారు. హైకోర్టు, గ్రీన్ ట్రిబ్యునల్ పలుమార్లు హెచ్చరించినప్పటికీ పరిస్థితి మారలేదని, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో ఇచ్చిన ఫిర్యాదులు, పత్రికలలో వచ్చిన కథనాలను కూడా జతపరిచినట్లు తెలిపారు. "మానవ సేవే మా ధవ సేవ" అనే నినాదంతో పనిచేస్తున్న సమితి,ప్రజల సమ స్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేసింది.




# జగిత్యాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### ఎంపీ అర్వింద్ ధర్మపురి

జనోదయ : జగిత్యాల మార్చి 16

అర్వింద్ ధర్మపురి జగిత్యాల జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న (మక్క) పంటకు సంబంధించి వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ ఏడాది జిల్లాలో పెద్ద ఎత్తున మక్క పంట పండిందని, అయితే కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జరుగుతున్న ఆలస్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మక్కకు కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్ పి)గా క్వింటాల్‌కు రూ. 2400 ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారులకు రూ. 1700 నుంచి రూ. 1800 మధ్య తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఎంపీ పేర్కొన్నారు. ఈ కారణంగా ఒక్కో రైతు సగటున రూ. 20,000 నుంచి రూ. 25,000 వరకు నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల నుంచి మక్కను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. అలాగే కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది, రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ఆలస్యం లేకుండా ప్రారంభించి, రైతుల పంటకు న్యాయమైన ధర అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి తన లేఖలో స్పష్టం చేశారు.


అర్వింద్ ధర్మపురి
अरविंद धर्मापुरी
ARVIND DHARMAPURI
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
NIZAMABAD, TELANGANA

MEMBER:
• Consultative Committee for the Ministry of Road Transport & Highways
• Standing Committee on Industry
• Joint Committee on Offices of Profit

లేఖ సంఖ్య MP/Nizamabad/163/2026 తేది 16.03.2026

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్,
జగిత్యాల గారికి.

విషయం: జిల్లాలో మక్క కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయుటకు – విజ్ఞప్తి.

ఆర్యా!

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా జగిత్యాల జిల్లాలో ఈ సంవత్సరం రైతులు పెద్ద ఎత్తున మక్క పంట సాగు చేశారు. ప్రస్తుతం పంట కోత పూర్తయ్యి మార్కెట్‌కు పెద్ద మొత్తంలో మక్క వస్తున్నది. అయితే జిల్లాలో మక్క ...

# జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ ప్రోటోకాల్ ఫ్లెక్సీల తొలగింపు




జనోదయ : జగిత్యాల ప్రతినిధి, మార్చి 16

జగిత్యాల పట్టణంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రోటోకాల్ ఫ్లెక్సీలను కార్యకర్తలు తొలగించారు. ఇంటి ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో పాటు ఇంట్లో ఉంచిన ఫ్లెక్సీలను కూడా పూర్తిగా తీసివేశారు. ఫ్లెక్సీలపై ఉన్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫోటోలను కూడా తొలగించినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా రాజకీయ చర్చకు దారి తీసింది. ఫ్లెక్సీల తొలగింపు వెనుక కారణాలపై స్పష్టత లేకపోయినా, కాంగ్రెస్ వర్గాల్లో ఇది హాట్‌టాపిక్‌గా మారింది. తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

# గ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన "ధరను వెంటనే తగ్గించాలి"

బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలి


గ్యాస్ కొరత ధరల పెరుగుదలకు బీజేపీ ప్రభుత్వ వినాధాలే కారణం

సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా

వరంగల్ జిల్లా ప్రతినిధి : (జనోదయ) మార్చి 16

ఖిలా వరంగల్ మండల కేంద్రంలో వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై పెరిగిన గ్యాస్ మరియు నిత్యవసర వస్తువు ధరలను తగ్గించాలని, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా పాల్గొని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ..తన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బంధించడం ఇరాన్ పై ఇజ్రాయిల్‌తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికాను పల్లెత్తు మాట అనకుండా ఎవరి దగ్గర చమురు కొనాలో అమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం అమెరికాకు దాసోహమై దేశ స్వారభౌమత్వాన్ని మంటగలిపారని ఆక్షేపించారు. యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్ మరియు పెట్రోల్ నిలువలు ఉన్నాయని మేకపోతు గంభీరం చూపెట్టి ఇప్పుడు ఒకసారిగా ప్రజలపై భారం రుద్దే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ. 60 పెంచడం, గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడడంతో హోటల్స్, హాస్టల్స్ మూసి వేసుకోవాల్సిన పరిస్థితి దాపురించి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్యబట్టారు. ఇది పూర్తిగా ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతా రహితమైన విధానాలే కారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని బ్లాక్ మార్కెట్ను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఏలేందర్, జిల్లా సమితి సభ్యులు తాళ్లపల్లి జాన్ పాల్, యాకాంబ్ర చారి, సుంకరి భవాని, రాజేందర్, నాయకులు ఎండి యాకూబ్ జెట్టి విజయలక్ష్మి, బాశెట్టి ఉమ, శ్రీను, ప్రభాకర్, కరుణాకర్, తస్లీం ఖాజామైనుద్దీన్, ఆరోగ్యం, గౌతమి, రాజాలు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.




# ఇరాన్ పై అమెరికా యుద్ధం ఆపేయాలి

నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్

వరంగల్ జిల్లా ప్రతినిధి : (జనోదయ) మార్చి 16




వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సిపిఐ వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఇరాన్ పై అమెరికా యుద్ధం నిలిపివేయాలని నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. ధర్నా చేయగా ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ హాజరై మాట్లాడుతూ.. ఇరాన్ పై అమెరికా యుద్ధం చేయడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంక్షోభం నెలకొందని అన్ని దేశాలు అమెరికాపై ఒత్తిడి తెచ్చి వెంటనే యుద్ధం ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న అసమర్థ విధానాల వల్ల దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ తో పాటు అన్ని రకాల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ట్రంప్ కు మోకరిల్లే విధానాలను విడనాడి ధరలను తగ్గించే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నదని లేదంటే మోడీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్సా రవీందర్, తాళ్ల పెల్లి రాహేల, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మస్కే సుధీర్, పరికిరాల రమేష్, నాయకులు మనోహర్, బచ్చల స్వప్న, ఐత ప్రసాద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకు వినతి సమర్పించిన బీజేపీ నాయకులు

**నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి : (జనోదయ) మార్చి 16**



వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ హాజరై గత రెండున్నర సంవత్సరాలుగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ.. ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు.అలాగే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్షన్లు వెంటనే మంజూరి చేయాలని,స్థానికంగా నిర్లక్ష్యానికి గురైన 100 పడకల హాస్పిటల్,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తిస్థాయి పనులు, మొన్నటి వరకు మున్సిపాలిటీ ఎన్నికలలో హామీల వర్షం కురిపించి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను స్థానికంగా చేస్తానని ఇచ్చిన హామీలను మొదలు పెట్టాలని, స్థానిక మున్సిపాలిటీలో పేరుకపోయిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని వర్ధన్నపేట తహసీల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి,నాయకులు నాంపల్లి యాకయ్య,పెద్దురి రాజ్ కుమార్,కుందూరు మహేందర్ రెడ్డి,మండల యువ మోర్చా అధ్యక్షులు పెందోట మహంత్,అడుప రాజు,రాజు,కృష్ణవేణి, రంజన్,సంపత్,దేవేందర్ రావు,ఇల్లంద శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్,చెంగల చిరంజీవి,బండారు ప్రశాంత్,కొండేటి బాబు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో సైబర్ సెక్యూరిటీ బూట్‌క్యాంప్ ప్రారంభం

**జనోదయ : జగిత్యాల (నాచుపల్లి),మార్చి 16**





జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జగిత్యాల (జేఎన్టీయూహెచ్ యూ సి ఈ జే ) లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల సైబర్ సెక్యూరిటీ బూట్‌క్యాంప్ సోమవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబర్ వాల్ నెట్ హైదరాబాద్ స్థాపకుడు, సీఈఓ పి. రాకేష్ హాజరై సైబర్ భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిద్ధాంతంతో పాటు హ్యాండ్స్-ఆన్ ల్యాబ్స్,ఛాలెంజ్ ఆధారిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ భద్రతపై అవగాహన అత్యవసరమని పేర్కొన్నారు. సిఎస్ఈ విభాగాధిపతి డా. కె.షాహు చత్రపతి సైబర్ మోసాలపై జాగ్రత్తలు వివరించారు.ఈ వర్క్‌షాప్‌లో జేఎన్‌టీయూహెచ్ మంథని, జేఎన్‌టీయూహెచ్ సిరిసిల్ల, వాగేశ్వరి తదితర కళాశాల విద్యార్థులతో పాటు మొత్తం 183 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.

# వరంగల్ యువతకు ఉపాధి కల్పించాలి

**పరిశ్రమలు లేక యువత వలసలు**

**సీజనల్ కూలీల ఉపాధి, రక్షణపై కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా కడియం కావ్య**

**వరంగల్ నిరుద్యోగ సమస్యల పట్ల పార్లమెంట్‌లో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డా కడియం కావ్య**

**వరంగల్ జిల్లా ప్రతినిధి : (జనోదయ) మార్చి 16**



వరంగల్ జిల్లాలో యువతలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి కోసం హైదరాబాద్ సహా ఇతర మహానగరాలకు వలసలు పెరుగుతున్న అంశాన్ని వరంగల్ ఎంపీ డా కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రస్తావించారు.పరిశ్రమల అభివృద్ధి లోపం,స్థానికంగా తగిన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల యువత, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా 15--29 ఏళ్ల మధ్య యువతలో నిరుద్యోగం ఎంత మేర ఉందో, ఈ వలసలను తగ్గించేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. అలాగే వ్యవసాయ పనులు లేని ఆఫ్ సీజన్ సమయంలో సీజనల్ వ్యవసాయ కూలీలకు ఆదాయం, భద్రత కల్పించేందుకు ప్రత్యేక పథకాలు ఉన్నాయా అని కూడా ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇస్తూ.. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (గ్రాఫ్రీ) తాజా గణాంకాల ప్రకారం తెలంగాణలో యువత నిరుద్యోగం 2017--18లో 23.3 శాతం ఉండగా 2023--24 నాటికి 16.6 శాతానికి తగ్గిందని తెలిపారు. ఇదే సమయంలో వర్కర్ పాప్యులేషన్ రేషియో 32 శాతం నుంచి 40.7 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కూడా నిరుద్యోగం 17.8 శాతం నుంచి 10.2 శాతానికి తగ్గిందని, ఉపాధిలో ఉన్న వారి శాతం 31.4 నుంచి 41.7కు పెరిగిందని మంత్రి వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ ఇండియా మిషన్, ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్, ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.అయితే సాధారణ పథకాలతో మాత్రమే వరంగల్ ప్రాంతంలోని ప్రత్యేక సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎంపీ డా కడియం కావ్య అభిప్రాయపడ్డారు. పరిశ్రమల కొరత, వ్యవసాయ ఆధారిత ఉపాధి సీజనల్‌గా ఉండటం వల్ల యువత వలసలు ఆగడం లేదని పేర్కొన్నారు. వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక పరిశ్రమలు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## శానిటేషన్ పనులు పరిశీలించిన కార్పొరేటర్

**గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ పరిధిలోని**

**ధర్మారం జాన్‌పాకలో**

**శానిటేషన్ పనులను అభివృద్ధి పనులను పరిశీలించిన**

**స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి : జనోదయ మార్చి 16**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ పరిధిలోని పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం జాన్‌పాక ప్రాంతంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శానిటేషన్ పనులను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ పరిశీలించారు.పెద్దమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేకంగా శానిటేషన్ కార్యక్రమం నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించారు. అలాగే జాన్‌పాకలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులను పరిశీలించారు.రోడ్డు మధ్యలో ఉన్న కరెంట్ పోల్స్ తొలగింపు విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాన్‌పాక బిఆర్ఎస్ నాయకులు ఎండి ఆరిఫ్,బోనాల రమేష్,గాడ్డులరాజు, జమీల్,బుల్లెట్ ఎంకన్న,రాజేష్,సాయి,సురేష్, రాజేష్, వాటర్ మెన్ నవీన్ మరియు శానిటరీ జవాన్ రాజబోయిన రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అక్రమంగా నిల్వ ఉంచిన**

## గ్యాస్ సిలిండర్ల పట్టివేత



**జనోదయ మందమర్రి మార్చి 16:**

పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లను సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ తన సిబ్బందితో కలిసి పట్టుకుని, వాటిని సీజ్ చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ ఊరు మందమర్రి కి వెళ్లే దారిలో శ్రీ చైతన్య పాఠశాల సమీపంలోని ఒక ఇంట్లో సోమవారం సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ తన సిబ్బందితో కలిసి దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచి,అధిక ధరకు విక్రయిస్తున్న 7 డొమెస్టిక్ ఖాళీ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని, నిందితులపై 6ఏ కేసు నమోదు చేశారు.అనంతరం వాటిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీకి అందజేశారు.